# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 11 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే!

నిర్మల్‌లో ఇండియా కూటమి భారీ నిరసన ర్యాలీ!




వివరాలు మెయిన్‌లో...

## రైతుకు భరోసా
# ఎస్ఆర్ఎస్‌పి నీటితో పంటలకు ఊపిరి

### ప్రభుత్వ విప్ కృషితో నీరు విడుదల
### ఆనంద పర్వంలో అన్నదాతలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తనని నమ్ముకున్న రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజ్ఞన్న అంటేనే రైతులకు కొండంత నమ్మకం అని మరోసారి నిరూపించారు పెద్దపల్లి శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ చింత కుంట విజయ రమణారావు. రైతుల కష్టాలు స్వయంగా చూసిన విజయ రమణారావు ప్రత్యేక చొరవతో ఎస్ఆర్ఎస్‌పి నీటి విడుదలకు కృషి చేశారు. రైతుకు భరోసానిచ్చేవ్యవసాయం పూర్తి గా ప్రకృతి అనుకూలతపై ఆధారపడే రంగం. ఈ ఏడాది వ ర్షాల అనిశ్చితి, ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు సా గునీటి కొరతపై తీవ్ర ఆందోళన చెందుతున్న సమయంలో శ్రీరామ్ సా గర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం రైతాంగానికి ఊరటనిచ్చే పరిణామం. నిజామాబాద్ జిల్లా పోచంపాడు వద్ద నుంచి విడుదలైన నీరు రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ, డి 86, డి83 మెయిన్ కెనాల్స్ ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటలకు చేరనున్న నేపథ్యంలో వేలాది ఎకరాల సాగు భూమికి ప్రయోజనం చేకూరనుంది.రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేపట్టిన కృషితో ఈ నీటి విడుదల సాధ్యపడింది. పంటలను కాపాడాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్పందించడం రైతుల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ముఖ్యంగా పంటలు చేతికొచ్చే వరకు అవసరమైన సహకారం అందిస్తామని ఆయన ఇచ్చిన హామీ రైతులకు మరింత ధైర్యాన్ని ఇస్తుంది.వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పొదుపుగా సాగునీటిని వాడుకోవాలని కోరారు. నీటి విడుదలకు సహకరించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు విజయ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు.

## మిఠాయి దుకాణాలపై
# నిఘా ఏది?

### ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కరువు
### పట్టణంలో కనిపించని తనిఖీలు

**ప్రజాపక్షం / జైనూర్ :** జైనూర్ మండల కేంద్రంలోని పలు మిఠాయి దుకాణాల్లో ఆహార భద్రత ప్రమాణాలు గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడంతో వినియోగదారుల ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతోంది. శుభకార్యాలు, పండుగల వేళల్లో విక్రయాలు జోరుగా సాగుతున్నా నాణ్యతా ప్రమాణాలపై పర్యవేక్షణ కొరవడింది.

### తయారీ కేంద్రాల్లో లోపించిన పరిశుభ్రత

దుకాణాల ముందు భాగంలో ఆకర్షణీయంగా కనిపిస్తున్న మిఠాయిల వెనుక తయారీ గదుల పరిస్థితి అధ్వానంగా ఉంటోంది. తయారీ ప్రదేశాల్లో ఈగలు, దుమ్ము చేరకుండా జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వంట పాత్రల శుభ్రత, స్వచ్ఛమైన నీటి వినియోగం, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను వ్యాపారులు విస్మరిస్తున్నారు.

### ముడి పదార్థాల నాణ్యతపై అనుమానాలు

మిఠాయిల తయారీలో వాడే పాలు, ఖోవా, నెయ్యి, నూనె నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. గడువు ముగిసిన నిల్వలను వినియోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్యాక్ చేసిన స్వీట్లపై తయారీ, గడువు తేదీల వివరాలు పేర్కొనడం లేదు. ఇప్పటివరకు అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపిన దాఖలాలు లేవు. ఉల్లంఘనులపై చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరి అరెస్ట్



వివరాలు మెయిన్‌లో...

## 'సర్' ప్రక్రియ రద్దు చేయాలి



వివరాలు మెయిన్‌లో...

## సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే దాడులు తప్పవు




వివరాలు మెయిన్‌లో...

## డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం



వివరాలు మెయిన్‌లో...

## క్రీడా రంగానికి సర్కారు పెద్దపీట

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే



వివరాలు మెయిన్‌లో...

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి టోర్నమెంట్, సెలక్షన్స్–2026–27 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అండర్–14, అండర్–17 బాలబాలికల బాక్సింగ్,తైక్వాండో,కరాటే పోటీలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు.సమయం అందరికీ సమానంగా ఉంటుంది అని దాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ఉత్తమ ఫలితాలు పొందుతారని అన్నారు.తెలంగాణ క్రీడాకారిణిలు ఆసియా క్రీడల్లో పాల్గొని పతాకాలు సాధించి ఒలంపిక్స్ కు అర్హత సాధించారని,రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుదు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి,తదితరులు ఉన్నారు.

# పిఆర్‌సి గడువు పెంపును ప్రభుత్వం విరమించుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఉద్యోగులు, పెన్షనర్లు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పిఆర్‌సి కమిషన్ గడువును పెంపు దిశగా సర్కార్ యోచిస్తోందనీ, తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారని, పిఆర్‌సికమీషన్ గడువు పెంపు ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని టిఎన్‌జిఒసంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఎంఎ హమీద్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పిఆర్‌సికమంజూరు చేయ గడువు 39 నెలల ఆలస్యం అయ్యిందని ఇంక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పెన్షనర్ల సహనాన్ని పరీక్షించొద్దని వెంటనే పిఆర్‌సికినివేదిక తెప్పించుకొని అమలు చేయాలనీ, ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటవ తారీఖున జీతాలు ఇచ్చి, కాలానుగుణంగా వచ్చే డి.ఏలు మంజూరు చేసి తామేదో ఉద్యోగులకు మేలు చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. ప్రభుత్వం రాబోయే గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మునిసిపల్ ఎన్నికలు, ఖైరతాబాద్ శాసనసభ మధ్యంతర ఎన్నికలు,మార్చిలో జరిగే రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు, 1. హైదరాబాద్‌రంగారెడ్డిమహబూబ్ నగర్, 2. ఖమ్మం నల్లగొండ వరంగల్ నియోజకవర్గాల ఎన్నికలు జరగనున్నాయని తెలియజేస్తు, మున్సిపల్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఎన్నికలు , శాసన సభకు జరిగే ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల , వారి కుటుంబ సభ్యుల ఓట్లు చాలా కీలకం కానున్నాయని, ప్రభుత్వానికి అనుకూలమైన ఫలితాలు రావలంటే వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించుకొని ఎన్నికలలోపే పిఆర్‌సికమలు చేయాలని, పిఆర్‌సికరిపోర్ట్ తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో పిఆర్‌సికవెంటనే అమలు చేయాలని,మూడు (3) డీఏలను వెంటనే విడుదల చేయాలని,రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని,ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారిపై ఆధారపడిన వారి హెల్త్ కార్డులను ఎలాంటి షరతులు లేకుండ అన్ని ఎంపానెల్ హాస్పిటల్లో అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తావని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థిని ఎంపిక

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : స్థానిక రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని సహస్ర రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది.సెప్టెంబర్ 30వ తేదీన స్థానిక రైజింగ్ సన్ పాఠశాలలో జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలలో సహస్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు.ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో సహస్ర పాల్గొననుంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయాద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్ విద్యార్థిని సహస్రను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన ప్రాజెక్టు హెడ్



ప్రజాపక్షం/గోదావరిఖని : ఎన్‌టిపిసి రామగుండం నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు హెడ్‌గా బాధ్యతలు చేపట్టిన ఫైజ్ తయ్యబ్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ను కలిశారు. గోదావరిఖనిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఈడీ, ప్రాజెక్టు హెడ్ ఫైజ్ తయ్యబ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ప్రాంత అభివృద్ధిలో ఎన్‌టిపిసి పోషిస్తున్న పాత్రను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడ స్థానిక అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంస్థ తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. స్థానిక ప్రజల సంక్షేమం, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఎన్‌టిపిసి మరింత సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# 24/7 మంచినీటి సరఫరాకు చర్యలు

## మేయర్ మహంకాళి స్వామి



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగర ప్రజలకు భవిష్యత్తులో నీటి కొరత లేకుండా నిరంతరాయంగా 24/7 మంచినీటి సరఫరా అందించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో రూ.100 కోట్ల నిధులు మంజూరయ్యాయని నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శనివారం 57వ డివిజన్ కాకతీయ నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఉపరితల జలాశయ పనులను డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి ఇంటికి పైప్‌లైన్ల ద్వారా రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో ఎనిమిది ఉపరితల జలాశయాలు, పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇతర అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే మరో రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించారని, అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, వెంగళ బాపు, నగర పాలక సంస్థ ఏఈ మనోజ్, సూపర్‌వైజర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి చెక్కు అందజేత

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన కలవేన దేవలత వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రెండు లక్షల యాభై వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది.ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న దేవలత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం మంత్రి శ్రీధర్ బాబును ఆశ్రయించారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు.ఈ ఎల్ఓసీ పత్రాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆస్పత్రి సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపత్కాలంలో తమకు వైద్య సహాయం అందించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అలాగే స్థానిక సర్పంచ్ కి దేవలత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జంతర్ మంతర్‌పై ఉక్కుపాదం నియంతృత్వానికి నిదర్శనం



ప్రజాపక్షం/అంతర్గాం : ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన ఉద్యమకారులను అడ్డుకోవడం, నిషేధాజ్ఞలు విధించడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ విమర్శించారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్క అర్హుడైన ఓటరు కూడ అన్యాయంగా ఓటరు జాబితా నుంచి తొలగించబడకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. సీ.వై. పుల్లయ్య మాట్లాడుతూ, సర్ ప్రక్రియలో నిజమైన ఓటర్ల పేర్లు తొలగుతున్నాయనే ఆందోళనలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఓటు హక్కును రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించకోకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ఉద్యమకారులపై నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనలకు అనుమతించాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు డిమాండ్ చేశారు.

# బతుకమ్మ ఉత్సవాలలో ట్రాన్స్‌జెండర్లు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సుల్తానాబాద్‌లో ట్రాన్స్‌జెండర్లు అత్యంత ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తుల్లో మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడుతూ, జానపద గీతాలు ఆలపించి పండుగ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్లు సోనాలి, స్మైలీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కుల, మత, లింగ భేదాలకు అతీతంగా ఇలాంటి సాంస్కృతిక వేడుకల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ తమకు ఆనందాన్ని, ఆత్మీయతను పంచిందని పేర్కొన్నారు.స్థానికులు కూడా ట్రాన్స్‌జెండర్లతో కలిసి బతుకమ్మ ఆడి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్వేత రష్మిక మందానాలతో పాటు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుడిని దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాపక్షం/ధర్మపురి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని శనివారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్,గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి హనుమంతరావు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.ప్రధానాలయం శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు,వేదపండితులు దైవ ఆశీస్సులు అందించగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటాన్ని అందించి సన్మానించారు.అనంతరం 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఇరిగేషన్, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు, గోదావరి నది తీరంలోని పుష్కర ఘాట్లను పరిశీలించి, పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్,తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్,ఆలయ సూపరింటెండెంట్ అలువాల శ్రీనివాస్,ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు

# ఆర్జి త్రీ, ఎపిఎ ఏరియాలో పర్యటించిన ప్రొఫెసర్



ప్రజాపక్షం/రామగిరి : సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో శనివారం పశ్చిమ బెంగాల్ చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ పర్యటించారు.ముందుగా జిఎం కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.తదుపరి జిఎం కార్యాలయం నందు మొక్కను నాటారు.ఈ సమావేశంలో రామగుండం కోల్ మైన్ కు సంబంధించి, పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాలో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు.అనంతరం రామగుండం కోల్ మైన్ క్లోజర్ యాక్టివిటీస్ క్రింద ఉన్న ఓసిపి1, ఓసిపి2 ఉపరితల గనుల తో పాటు ఏ ఎల్ పి, జిడికె 10 ఇంక్లైన్, వకీల్ పల్లి గనులను సందర్శించి నాటిన మొక్కలను, గనుల ఆవరణలో పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరంగా ఉపరితల గనులలో, గనుల ఆవరణలో చేపడుతున్న పనులు బాగున్నాయని, ముున్ముందు ఇలాగే కొనసాగించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఎం.రామ్మోహన్,ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్,పర్యావరణ అధికారులు కిషన్,ప్రశాంత్ జీవన్,కార్పొరేట్ పర్యావరణ విభాగం అధికారులు రవీంద్రనాథ్,తిరుపతి,శంకర్ తోపాటు ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనపరులకు అడ్డాగా మారిన సుల్తానాబాద్ ఊర చెరువు కట్ట

ప్రజాపక్షం/సుల్తానాబాద్: సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువు కట్ట వ్యసనపరులకు అడ్డాగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాయంత్రం వేళల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగానే మద్యం సేవిస్తూ, అనంతరం ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర వ్యర్థాలను చెరువు కట్టపై, పంట పొలాల సమీపంలో, చెరువులోనే పడేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరువు కట్టపై రోజూ రైతులు, మత్స్యకారులు, సాధారణ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. పగిలిన మద్యం సీసాల పెంకులు రహదారిపై, పొలాల్లో ఉండటంతో పలువురు రైతులు, మత్స్యకారులు గాయాల పాలవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.చెరువు పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఖాళీ సీసాలను విచ్చలవిడిగా పడేయడాన్ని అరికట్టేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే చెరువు కట్టను పరిశుభ్రంగా ఉంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టి.బి. రహిత గ్రామంగా వేంనూర్ ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేంనూర్ టి.బి.(క్షయ వ్యాధి) రహిత గ్రామంగా ఎంపికైంది. జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచి కోల లత ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న టి.బి. రహిత భారత దేశం సాధన దిశగా వేంనూర్ గ్రామం ముందడుగు వేసి జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం పట్ల పలువురు అధికారులు అభినందించారు. తొలుత మండల స్థాయిలో ఎంపికైన తమ గ్రామం జిల్లా స్థాయిలోనూ గుర్తింపు పొందడం సంతోషంగా ఉందని సర్పంచి లత అన్నారు. ఈ గుర్తింపు గ్రామానికి గర్వకారణమన్నారు. గ్రామాన్ని టి.బి. రహితంగా తీర్చిదిద్దడంలో సహకరించిన గ్రామ పాలకవర్గం, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామంలో ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టిన అలీ ఫౌండేషన్

**ప్రజాపక్షం/కోరుట్ల :** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి విజయాలకు తగిన గుర్తింపునిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా అలీ ఫౌండేషన్ కోరుట్ల విశేష కృషి చేస్తోంది.ఈ క్రమంలో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా, 2025–26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్, నీట్, మెయిన్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు అవార్డులు, నగదు బహుమతులు అందజేశారు. కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది.గత ఎనిమిదేళ్లుగా అలీ ఫౌండేషన్ ఏటా ఈ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, ఉత్తమ వైద్యుడు, ఉత్తమ అధికారి, ఉత్తమ ఇమామ్, ఉత్తమ మౌజన్, ఉత్తమ ఇస్లామిక్ ఉపాధ్యాయురాలు తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని మెమెంటోలు, శాలువాలు, అవార్డులు, నగదు బహుమతులతో సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను, నైపుణ్యాలను విద్యార్థులతో పంచుకుంటూ వారి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అలీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ మసూద్ అలీ అక్బర్, చీఫ్ ప్యాట్రన్ ఎండీ ఇక్బాల్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎండీ యూసుఫ్ అలీ,డాక్టర్ సిద్దిక్ అలీ,మౌలానా అహ్మద్ అబ్దుల్లా ఖాస్మీ, నజీబుద్దీన్, ఆరిఫ్ అలీ, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ జమీర్ అలీ సబీలీ, డాక్టర్ నజీబ్ ఉల్లా,షేక్ సాబీర్, ఎండీ నసీమ్ సార్, నజాముద్దీన్ జాహెద్, సంద శ్రీపతి,ఆసిఫ్ ఖాన్, అబ్దుల్ ఖయ్యూమ్, ఇస్మాయిల్ సాజిద్, నసీర్, ఫసియుద్దీన్, అబ్దుల్ రబ్, ఎండీ అబిద్, మహమ్మద్ మజీద్ లెక్చరర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ఛార్జీల పెంపును విరమించుకోవాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్తు ఛార్జీల పెంపు ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు విద్యుత్తు ఛార్జీలు పెంచితే ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి రాష్ట్రంలోని విద్యుత్తు పంపిణీ సంస్థలకు (డిస్కమ్‌లు) రూ.5,420 కోట్ల ట్రూఅప్ ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేసుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. దీని ప్రకారం నవంబర్ 2026 నుంచి యూనిట్‌కు 30 పైసలు, డిసెంబర్ 2026 నుంచి యూనిట్‌కు 50 పైసల చొప్పున అదనపు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ అదనపు భారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని వినియోగదారులకు 29 నెలలు, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని వినియోగదారులకు 26 నెలల పాటు ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలపై అదనపు భారం మోపడం సరికాదని, ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువులధరలు, ఇతర ఖర్చులతో సామాన్య కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని దినేష్ అన్నారు. గతంలో విద్యుత్తు కొనుగోళ్ల వల్ల ఏర్పడిన అదనపు ఖర్చులను ప్రజలపై వేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో భరించాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,ప్రజలకు అందుబాటు ధరల్లో విద్యుత్తు సరఫరా చేయడంపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సాయికిరణ్ నేటి యువతకు ఆదర్శం



ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** నేటి యువత సమాజాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాల్లో ముందుండాలని,అలాంటి యువతకు బాకం సాయికిరణ్ ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఏమాత్రం తీసిపోని విధంగా నిర్వహిస్తున్న సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రశంసించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికితీసేందుకు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ తన సొంత ఖర్చులతో ఇలాంటి భారీ క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాల్సిన విషయమని ఆయన అన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ఈ లక్ష్యంతో సాయికిరణ్ చేపట్టిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా బాకం సాయికిరణ్‌ను ప్రభుత్వ విప్ ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా, క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. సుల్తానాబాద్ యువతకు ఈ ప్రీమియర్ లీగ్ ఒక మంచి వేదికగా నిలిచి, కొత్త ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసే అవకాశం కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమ్మవారి సేవలో నవదుర్గా సేవా సమితి పుష్కర ప్రస్థానం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలో యువత ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ,ఆధ్యాత్మిక సేవలో నవదుర్గా సేవా సమితి పన్నెండేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. 2014లో 'ధర్మపురి యువత' పేరుతో ప్రారంభమైన ఈ ప్రయాణం, దేవి శరన్నవరాత్రోత్సవాలను సమష్టిగా నిర్వహించాలనే సంకల్పంతో మొదలైంది.బస్టాండ్ సమీపంలోని 32 రూముల గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన తొలి సమావేశానికి వంద మందికి పైగా యువకులు హాజరై ఐక్యతకు పునాది వేశారు. తొలినాళ్లలో పలు సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా, టీటీడీ కల్యాణ మండపంలో ఉత్సవాలను నిర్వహిస్తూ ముందుకు సాగారు. అనంతరం 'నవదుర్గా సేవా సమితి'గా రూపాంతరం చెందారు.దేవి శరన్నవరాత్రోత్సవాలతో పాటు పట్టణంలోని జాతర, కార్తీక పౌర్ణమి, మహాశివరాత్రి వేడుకల్లోనూ సభ్యులు సేవలందిస్తున్నారు. భక్తులు, దాతలు, పట్టణ ప్రజల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న ఈ ప్రస్థానంలో యువత ఐక్యత, భక్తిభావం ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులోనూ మరింత ఉత్సాహంతో అమ్మవారి సేవలో కొనసాగుతూ ధర్మపురి ఆధ్యాత్మిక వైభవాన్ని పెంపొందించడమే లక్ష్యమని సమితి సభ్యులు పేర్కొంటున్నారు.



## కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి వేగం

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ మంత్రిగారి హనుమంతరావు తెలిపారు.శనివారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండగట్టులో రూ.35.19 కోట్లతో 96 గదుల ధర్మసత్రం, దీక్ష విరమణ మండపం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని కమిషనర్ వెల్లడించారు. ఈ నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం సమకూర్చనున్నట్లు ఆయన వివరించారు.నవంబరు 15 నుంచి 20 వరకు నిర్వహించనున్న స్వామి వారి చందనోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి,సహాయ కార్యనిర్వహణాధికారి హరిహరనాథ్,పర్యవేక్షకులు,సునీల్ కుమార్,ప్రధాన అర్చకులు డాక్టర్ జితేంద్ర ప్రసాద్, చిరంజీవి స్వామి,మారుతి ప్రసాద్, స్థానాచార్యులు, కపిందర్, ఆలయ పరిశీలకులు అశోక్, దేవస్థాన అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక, న్యాయ సేవలకు గుర్తింపు



**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మామిడాల పాండు రంగ విఠల్ కు న్యాయవాద వృత్తిలో విశేష సేవలతో పాటు పలు ట్రస్టులకు అందించిన సేవలను గుర్తిస్తూ చెన్నైలోని కృష్ణ గానసభ ఆడిటోరియంలో శనివారం జరిగిన సోషల్ లీడర్స్ & విజనరీస్ కాంక్లేవ్ 2026లో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ డా:k.వెంకటేశన్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు.న్యాయవాద వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న పాండురంగ విఠల్‌కు డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన ఎస్ఐకి సన్మానం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ టి.ఉదయ్‌కిరణ్‌ను రామగుండం నగరపాలక 26వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ సర్పమ్మ సారయ్యనాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్.ఐ.ని శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తానంటూ ఎస్.ఐ.కి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రైతులకు సాగునీరు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎలిగేడు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన,ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, సాగునీరు, విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో నీరందక ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎందుకు ఏర్పడుతున్నాయని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా సమృద్ధిగా ఉందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు.ఎలిగేడు ప్రాంతంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారని, అయితే తాము సబ్‌స్టేషన్ వద్ద నిరసన నిర్వహిస్తున్న సమయంలోనే రెండుసార్లు విద్యుత్ ట్రిప్ అయిందని తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి... కోరుకంటి చందర్...బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,చందర్ మాట్లాడుతూ, రైతులకు కనీసం ఆరు గంటలపాటు కూడా నాణ్యమైన విద్యుత్ అందడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు అందించలేకపోతోందని ప్రశ్నించారు. సాగునీరు లేక బోర్లపై ఆధారపడుతున్న రైతులు విద్యుత్ కోతల కారణంగా వేల రూపాయలు ఖర్చు చేసి డీజిల్ జనరేటర్లతో మోటార్లు నడిపించుకోవాల్సి వస్తోందన్నారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి... మమతా రెడ్డి...పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాల్వలకు నీరు విడుదల చేయకపోవడం, బోరు మోటార్లకు నాణ్యమైన విద్యుత్ అందకపోవడంతో రైతులపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. రైతు భరోసా, ఎరువుల సరఫరా, పంటల కొనుగోళ్ల సమస్యలను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ కోతలను నిలిపివేసి రైతులను ఆదుకోవాలి.... రఘువీర్ సింగ్...మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రఘువీర్ సింగ్ మాట్లాడుతూ, రైతులకు సాగునీరు, విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేశారు. ఎస్సారెస్పీ కాల్వలకు వెంటనే నీరు విడుదల చేసి, విద్యుత్ కోతలను నిలిపివేయాలని, రైతు భరోసా నిధులు అందించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిపి మోహన్ రావు,బైరెడ్డి రాంరెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ బాపయ్య, నాయకులు తిరుపతి, పోషాలు, రాజేశం, వినోద్, నారాయణ, సాయినాథ్,సది,కార్తీక్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ : విద్యావేత్తగా ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా మానవసేవే మాధవ సేవ అని ఆపదలో ఆదుకోవటమే నిజమైన మానవత్వమని, మానవ సేవను మించిన సేవ మరొకటి లేదని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ డైరెక్టర్ షఫీ నిరూపించారు. క్యాన్సర్‌తో బాధపడుతూ ఆపరేషన్ కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బెజ్జొరాకు చెందిన ఎర్రొళ్ల లక్ష్మీ కి ఆర్థిక సాయమందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇక్బాల్, హరీష్, రిజ్వాన్, ప్రకాష్ పాల్గొన్నారు.

# నీటి సరఫరాకు నాలుగు రోజుల అంతరాయం

ప్రజాపక్షం/నిజామాబాద్ : మిషన్ భగీరథ నీటి సరఫరాకు నాలుగు రోజుల అంతరాయం కలుగనుందని మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. రూరల్ నియోజకవర్గం లోని రూరల్ మండలంలో ఆర్ అండ్ బిరోడ్డు వెడల్పు చేయటంతో పైపులైన్ మార్చటం కోసం ఈ నెల 11 నుంచి 14 వరకు నియోజకవర్గంలోని 18 ఆవాసాలకు మిషన్ భగీరథ నీటిలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

# దుబాయిలో బతుకమ్మ సంబరాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బిగాల



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : దుబాయిలో బతుకమ్మ సంబరాలలో పాల్గొనేందుకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు దుబాయి ఎయిర్‌పోర్టులో తెలంగాణ వాసులు ఘన స్వాగతం పలికారు. శనివారం దుబాయిలో బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనేందుకు అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ బిగాల మహేశ్‌లను దుబాయిలోని ప్రవాస తెలంగాణ వాసులు ఘనంగా స్వాగతం పలికారు.

# గుండెపోటుతో మునిసిపల్ కార్మికుడు మృతి

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మునిసిపల్ కార్మికుడు మృతిచెందిన సంఘటన నిజామాబాద్ నగరంలోచోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. శనివారం నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుడు భూమయ్య 50వ డివిజన్ టాటా ఏసి లోడర్‌గా పనిచేస్తున్నారు.వెంటనే స్పందించిన సానిటరీ ఇన్స్‌పెక్టర్ జీవన్, సిబ్బంది వీరిని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఫిట్స్ వచ్చిన అనంతరం గుండెపోటు సైతం రావడం కారణంగా మృతి చెందాడని ధృవీకరించారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థినుల ఎంపిక



ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్: జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్‌ఎస్‌లో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12 లలో నిర్వహించనున్న 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 13 మినీ సబ్ జూనియర్ అంతర జిల్లా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 202627 బాలికల విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు యుగేశ్వరి, మేఘన ఎంపికయ్యారు. 4న తొర్లికొండ జడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నర్సయ్య విద్యార్థినులను అభినందించి పోటీలలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు. విద్యార్థినులు తమ ప్రతిభతో జిల్లాకు మంచి పేరు తీసుకరావలని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనికేత్, అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం

## అష్టముఖి కొనేరులో భక్తుల పుణ్య స్నానాలు



ప్రజాపక్షం/ఎడపల్లి: శనివారం అమావాస్య సందర్భంగా ఎడపల్లి మండలం జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద గల పవిత్ర అష్టముఖి కొనేరులో స్నానాలు ఆచరించడానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుష్కరిణిలో స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టముఖి కొనేరు వద్ద భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లను ఆలయ సిబ్బంది, పాలక వర్గం, పోలీసులు, గ్రామస్థులు పర్యవేక్షించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం కొనేరు ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. శనివారం అమావాస్య అరుదుగా వచ్చే సందర్భంగా అష్టముఖి కొనేరు లో స్నానాలు ఆచరిస్తే సర్వపాపాలు తొలగుతాయని, శని దోషాలు హరింపబడతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దీంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు పుష్కరిణిలో స్నానం ఆచరించేందుకు విచ్చేశారు. భక్తులు ఓం నమో నారాయనాయ అనే అష్టాక్షరీ మంత్రాన్నరి జపిస్తూ కొనేరు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. భక్తుల దర్శనార్థం బారికేడ్లను నిర్మించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సుమారు పదివేలకు పైగా భక్తులు అష్టముఖి కొనేరులో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు భక్తుల తాకిడి కొనసాగింది. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా పెద్ద ఎత్తున దుకాణ సముదాయాలు వెలిశాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయితే శనివారం అమావాస్య పితృపక్షం కావడంతో కొంతమేర భక్తుల తాకిడి తగ్గింది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి శ్రీనివాస్, రూరల్ సిఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ కు చెందిన వ్యాపారస్తులు భక్తుల సౌకర్యార్థం అల్పాహారం, త్రాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆలయం వద్ద భారీగా దుకాణ సముదాయాలు వెలిశాయి. ఆలయ ఛైర్మన్ చిలుక రవి కుమార్, ఈఓ వేణు, దర్మకర్త మండలి సభ్యులు, గ్రామ యువకులు ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# డంపింగ్ యార్డు కాదు.. రోగాల అడ్డా!

## ఖానాపూర్ పొలిమేరలో అధ్వానంగా మారిన పరిస్థితి



ప్రజాపక్షం /నిర్మల్/ఖానాపూర్ : స్వచ్ఛ సర్వేక్షణ్, సుందర ఖానాపూర్ అంటూ మున్సిపల్ అధికారులు చేస్తున్న ప్రచారాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో పరిస్థితి దయనీయంగా మారింది. ఖానాపూర్ పురపాలక సంఘం పరిధిలోని పులిమోర పొలిమేర ప్రాంతంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ డంపింగ్ యార్డు పర్యవేక్షణ కొరవడి సమస్యల నిలయంగా మారింది. పట్టణంలోని అన్ని వార్డుల నుంచి నిత్యం టన్నుల కొద్దీ సేకరిస్తున్న చెత్తను ఇక్కడికి తరలిస్తున్నారే తప్ప, వాటిని శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసి నిర్మూలించే చర్యలు శూన్యమయ్యాయి. దాంతో ఈ ప్రాంతం దుర్వాసనతో కంపుకొడుతూ పరిసర గ్రామాల ప్రజలకు మరియు కాలనీవాసులకు నరకంగా మారింది.డంపింగ్ యార్డులో సేకరించిన వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి ప్రాసెసింగ్ చేయడానికి గతంలో లక్షలాది రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసిన అత్యాధునిక యంత్రాలు ఏళ్ల తరబడి మూలనపడి తుప్పుపడుతున్నాయి. వాటిని మరమ్మతు చేసి వినియోగంలోకి తెచ్చే నాథుడే కరువయ్యారు. అలాగే చెత్త ప్రాసెసింగ్‌కు, శుభ్రతకు అవసరమైన నీటి కోసం వేసిన బోరుబావి సైతం నిరుపయోగంగా మారింది. ఇటీవల బోరుబావికి సంబంధించిన మోటార్ దొంగతనానికి గురికావడంతో సమస్య మరింత జటిలమైంది. అధికారులు ఇప్పటివరకు ప్రత్యామ్నాయ మోటార్‌ను బిగించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.మరోవైపు డంపింగ్ యార్డు చుట్టూ కనీస రక్షణ ప్రహరీ గోడ లేకపోవడంతో సమీప అటవీ ప్రాంతం నుంచి రాత్రి వేళల్లో ఎలుగుబంట్లు, నక్కలు, పిచ్చికుక్కలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. దీనివల్ల పక్కనే ఉన్న రైతులు, ప్రజలు అటువైపు వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయపడుతున్నారు. అటు డంపింగ్ యార్డుకు చేరుకోవడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గుంతలు, బురదమయమైన దారిలో చెత్తను తరలించే వాహనాలు తరచూ మొరాయిస్తున్నాయని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ డంపింగ్ యార్డుకు అతి సమీపంలోనే ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం కాలనీ ఉంది. యార్డులో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించలేక రాత్రి వేళల్లో సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా నిప్పు పెడుతున్నారు. దాంతో వెలువడే దట్టమైన పొగ, ప్లాస్టిక్ కాలిన తీవ్ర విషపు దుర్వాసన కాలనీ మొత్తం కమ్మేస్తోంది. కాలనీలోని చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులు, ఊపిరాడక అల్లాడుతున్నారు. ఈ డంపింగ్ యార్డు సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వెంటనే రక్షణ ప్రహరీ నిర్మించాలని, నిరుపయోగంగా ఉన్న యంత్రాలను మరమ్మతు చేసి నడపాలని, నూతన బోరు మోటార్ బిగించాలని కోరుతున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే డబుల్ బెడ్‌రూం కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యం

## పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలంలోని కుంటాల ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మైనర్ విద్యార్థిని(16) అదృశ్యమవ్వడం కలకలం రేపింది. దసరా సెలవులకు తల్లిదండ్రుల సమక్షంలో పంపించాల్సి ఉండగా, ఎలాంటి ఆధారాలు లేకుండానే విద్యార్థిని బయటకు వెళ్లినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థిని ఇంటికి చేరకపోవడంతో గత రెండు రోజులుగా గాలింపు చేపట్టిన సిబ్బంది, తల్లిదండ్రులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ క్రాంతి కుమార్‌కు సన్మానం



ప్రజాపక్షం/నేరడిగొండ: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా నూతన చైర్మన్ డాక్టర్ అడే క్రాంతి కుమార్‌ను పిఆర్‌టియు (టిజి) జిల్లా శాఖ నాయకులు శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. మానవసేవే లక్ష్యంగా రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఆడే నూర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నర్రా నవీన్ యాదవ్, ముజీబ్, శ్రీరామ్, అంబారావు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ : ఆపదలోని కుటుంబాలకు అండగా నిలవటం సామాజిక బాధ్యత అని లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ షఫీ అన్నారు. ఇటీవల మృతి చెందిన హోటల్ చిరు వ్యాపారి పొలాస సుధాకర్ కుటుంబానికి లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ షఫీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. శనివారం సుధాకర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని భార్యకు రూ.5 వేల ఆర్థిక సాయమందించి కుటుంబానికి అండగా నిలిచారు. కార్యక్రమంలో శేఖర్, హరీష్, ఇక్బాల్, రిజ్వాన్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



ప్రజాపక్షం/ఆర్మూర్ : దొరికిన బ్యాగ్‌ను బాధితులకు అప్పగించిన ఆటో డ్రైవర్‌ను సీఐ కొండి చంద్రశేఖర్‌రెడ్డి సన్మానం చేశారు. నిజాయితీ, మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఆటో డ్రైవర్ ఓంసాయి మామిడిపల్లి చౌరస్తా నుంచి చెన్నై షాపింగ్ మాల్‌కు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రయాణికులు తమ బ్యాగ్‌ను మరిచిపోయారు. దీనిని గుర్తించిన ఆటో డ్రైవర్ ఓంసాయి, బ్యాగ్‌ను ఆర్మూర్ పిఎస్‌కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ చేపట్టి ఆ బ్యాగ్ మేతరి సంధ్య, వెంకటేష్‌కు చెందినదిగా గుర్తించి వారికి తిరిగి అప్పగించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి బ్యాగ్‌ను యజమానులకు చేరేలా సహకరించిన ఆటో డ్రైవర్ ఓంసాయిని సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సై రజనీకాంత్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా నిజాయితీతో కూడిన ఇలాంటి చర్యలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆటో డ్రైవర్ ఓంసాయి చూపిన మానవత్వంపై పలువురు ప్రశంసలు చేశారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎస్ఆర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ (ఐఐటి, జెఇఇ అండ్ నీట్ అకాడమీ) ఆధ్వర్యంలో అక్టోబర్ 10న కళాశాల ప్రాంగణంలో ప్రీ బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.బతుకమ్మల చుట్టూ చేరి భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, కోలాటాలు మరియు సంప్రదాయ నృత్యాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. విద్యార్థినుల సందడి, పూల శోభతో కళాశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో డిజిఎం శ్రీ గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇన్‌ఛార్జ్ శ్రీ నాగేశ్ యాదవ్, అకాడమిక్ డీన్ శ్రీ రాంబాబు, ప్రిన్సిపాల్ శ్రీ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థినులను అభినందించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి వైభవానికి ప్రతీక అని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు మన సంప్రదాయాలను గౌరవించి, వాటిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది సైతం ఈ వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. విద్యార్థినుల సృజనాత్మకత, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రం సమీపంలో వెలసిన నందిగుండం దుర్గామాత ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి



అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఈ ఉదయం 5:30 గంటలకు ఆలయ వ్యవస్థాపకులు కొండాజీ వెంకటాచారి నేతృత్వంలో అమ్మవారి మాలధారణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది.నేడు ఉత్సవాల తొలి రోజున అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరి దేవి విశేష అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు 10 రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ప్రతి రోజూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక పూజలు, అమ్మవారి వివిధ అలంకారాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. భక్తులు రూ.11,000 చెల్లించి శాశ్వత అన్నదాతలుగా పేర్లు నమోదు చేసుకోవచ్చని, వివరాలకు 9640276496 నంబరును సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.భాగంగా ఈ నెల 18న ఉదయం 10:30 గంటలకు కన్యా పూజలు, అదే రోజు రాత్రి 7:45 గంటలకు స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వహించే మహిషాసుర దహన కార్యక్రమం ఉండనుంది.భక్తులందరూ కుటుంబ సమేతంగా ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పోలిశెట్టి విలాస్, సాదం ఆనంద్, పూదరి జనార్ధన్, శ్రీనివాస్ తదితరులు కోరారు.

**నిర్మల్ రూరల్ :** దీక్ష డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి,



సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడి, కోలాటాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు సిహెచ్. వెంకట్‌రెడ్డి, ప్రమోద్ రావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మెంగ



శ్రీధర్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్ దాస్ నగర్‌లోని యూనివర్సల్ నీట్ (ఐఐటీ ఫౌండేషన్) హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి పాఠశాలకు తీసుకువచ్చారు. బతుకమ్మ పాటలు, ఆటపాటలు, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బతుకమ్మలకు పాఠశాల యాజమాన్యం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సొలేషన్ బహుమతులను అందజేసింది. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవాన్ని,ఐక్యతాభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపా



ధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేంనూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలంతా ఒక చోట చేరి సంప్రదాయబద్ధంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ సర్పంచి కోల లత ఆధ్వర్యంలో వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టారు.

**సుల్తానాబాద్ :** ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకతను చాటుతుందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల గొప్ప



తనాన్ని తెలుసుకొని వాటిని భావితరాలకు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.



ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు,విద్యార్థులు పాల్గొన్నారు.

**ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా శనివారం ఎంగిలిపూల,సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పితృఅమావాస్యను పురస్కరించుకొని మండలంలోని గ్రామ గ్రామాన మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అమర్చి, గౌరమ్మను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం ఆయా గ్రామాల్లోని భూలక్ష్మి, ఆంజనేయస్వామి ఆలయాలు, పెద్దమ్మతల్లి ఆలయం తోపాటు పలు ఆలయ ప్రాంగణాలకు బతుకమ్మలతో భారీగా తరలివచ్చారు. బతుకమ్మలన్నింటినీ ఒకచోట చేర్చి చుట్టూ తిరుగుతూ.. చప్పట్లు కొడుతూ సాంప్రదాయ ఆటపాటలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా గ్రామాలు తీరొక్క పూల జాతరను తలపించాయి.ఈవేడుకలకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల సర్పంచులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.బతుకమ్మలు ఆడే ప్రాంతాల్లో ముందస్తుగా వీధి దీపాల ఏర్పాటు చేయించి,పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. అంతటా



పండుగ వాతావరణం ఉట్టిపడేలా సర్పంచులు స్వయంగా ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**చొప్పదండి:** పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశా



లలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినులు బతుకమ్మలను ఆకర్షణీయంగా అలంకరించి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ముఖ్యమని, ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకట రమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్, అధ్యాపకులు స్వప్న, జగన్, రాజేశం, రేఖ, మౌనిక, వందన, సంధ్య, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**గన్నేరువరం :** తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సంబురాలు గన్నేరువరంలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఈ తొమ్మిది రోజుల గన్నేరువరం మండలంలోని గ్రామాలలో ఆడబిడ్డల కోలాహలంతో, పూల పరిమళాలతో కళకళలాడుతున్నాయి.ఎంగిలిపూల బతుకమ్మ పండుగ మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను గ్రామాల్లోని మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలను సేకరించి అందంగా అలంకరించి బతుకమ్మలను తయారుచేశారు.ఉత్సవాల ప్రారంభం రోజే ఇళ్లన్నీ బతుకమ్మ పాటలు, కోలాటాలతో సందడిగా మారాయి. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడి బతుకమ్మ చుట్టూ చప్పట్లతో తిరుగుతూ గౌరమ్మ పాటలు పాడారు.తొమ్మిది రోజుల సంబురాలు: బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలు, వేడుకల నడుమ ఘనంగా నిర్వహించనున్నారు.



ఈ ఉత్సవాలు 18న సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగియనున్నాయి. ఆ రోజు మహిళలంతా పెద్ద ఎత్తున బతుకమ్మలను సమీప చెరువులలో నిమజ్జనం చేసి వేడుకలను ముగించనున్నారు.

**గన్నేరువరం :** గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లె ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి కోలాట నృత్యాలతో విద్యార్థులు సందడి చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అరు కొంతం గోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ మామిడి జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఐక్యమత్యం స్ఫూర్తి కి ప్రతీక అని అన్నారు. పకృతిని ఆరాధించే గొప్ప పండుగగా బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, రజినీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్, కార్యదర్శి ఉపేందర్, అంగన్వాడి టీచర్ శారద, స్రవంతి, కారోబార్ అజయ్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**వేములవాడ టౌన్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు వేములవాడ పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు.మహిళల సందడి, బతుకమ్మ పాటలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటూ తమ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుకుంటామని మహిళలు తెలిపారు.బతుకమ్మ సంబరాలు ప్రారంభం కావడంతో పండుగ సందడి నెలకొంది.

## అన్నదాత నుండి విద్యుత్ ప్రధాతగా.. రైతుకు మరో ఆదాయ మార్గం!



**ప్రజాపక్షం/నెక్కొండ:** వ్యవసాయంతో పాటు సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన పిఎం..కుసుమ్ పథకం మరో ముందడుగు వేసింది. వరంగల్ రూరల్ డివిజన్ పరిధిలోని లోహిత గ్రామంలో కిషన్ రావుకు చెందిన 2 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్‌ను శుక్రవారం విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. ఎస్ఈ/ఆపరేషన్ వరంగల్ ఆనందం ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. జిల్లాలో రెండవ ప్లాంట్ ...రైతులకు పోత్సాహం వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు 14 మంది రైతులు టిజిఎన్‌పిడిసిఎల్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు(పిపిఏలు) చేసుకోగా, గ్రిడ్‌కు అనుసంధానమైన రెండవ సౌర విద్యుత్ ప్లాంట్ ఇదేనని టిజిఆర్ఈడిసిఓ జిల్లా మేనేజర్ రాజేందర్ గంధం తెలిపారు. మిగతా రైతులు కూడా ప్లాంట్ల ఏర్పాటును త్వరగా పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు, స్వచ్ఛమైన హరిత విద్యుత్ అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, టిజిఆర్ఈడిసిఓ అధికారులు, సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 12న యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

**ప్రజాపక్షం/వరంగల్:** 12(సోమవారం)న జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ప్రజావాణి కి జిల్లా ప్రజలు హాజరై వారి సమస్యలు పై దరఖాస్తులు సమర్పించగలరన్నారు.

## పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గణపురంః** భూపాలపల్లి మాజీ ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి వీరాభిమాని గణపురం మండలం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మాజీ ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని పూర్ణచంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానస శ్రీనివాస్, నాయకులు ఆరే సాంబరెడ్డి, అల్లూరి శ్రీనివాస్, దేవిశెట్టి రామ్ నర్సింహారావు, పిన్నింటి మణిదీప్‌రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ, పబ్బ రవి, దాంసాని శ్రీకాంత్, వాజిద్, రవీందర్ రావు, నేరెళ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మోదీప్రభుత్వం తీరు దుర్మార్గం




**ప్రజాపక్షం/నర్సంపేట:** అక్రమ పద్ధతుల్లో 13 కోట్ల భారతీయుల ఓట్లను తొలగించిన సిఈసి జ్ఞానేశ్ కుమార్‌ను రాజీనామా చేయించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో నేడు ఢిల్లీలో నిరసన చేస్తున్న వారిపై మోదీ ప్రభుత్వ తీరు దుర్మార్గమని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నరంపేట కార్యదర్శి అడ్డురి రాజు, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు కోడి సోమన్నలు అన్నారు. ఢిల్లీ లాఠీ చార్జికి నిరసనగా నేడు నరంపేటలో మాస్ లైన్ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉద్దేశపూర్వకంగా కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం ఫాసిస్ట్ హిట్లర్ బాటలో నడుస్తుందని అన్నారు. విద్యార్థులు, యువకులు, మేధావులు చివరికి సుప్రీంకోర్టు లాయర్స్‌ను సైతం అరెస్టు చేయటం అన్యాయమన్నారు. శత్రు దేశాలతో పోరాడటానికి దేశ సరిహద్దుల్లో ఉండాల్సిన కేంద్ర బలగాలు ఢిల్లీ జంతర్ మంతర్ చుట్టూ కేంద్రీకరించటం భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అన్నారు. అర్హులైన భారతీయ ఓట్లను తొలగించిన జ్ఞానేష్ కుమార్ ను దేశద్రోహిగా ప్రజలంతా నిరసిస్తుంటే మోదీ ప్రభుత్వం దొంగ నిద్రను నటిస్తుందన్నారు. ప్రపంచానికి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం గురించి చెప్పే విశ్వ గురువు మోదీ తను అమలు చేస్తున్న ఈ నిర్బంధం సంగతేమిటని వారు ప్రశ్నించారు. తొలగించిన ఓట్లను పునరుద్ధరించి ఢిల్లీ నగర వీధులలో విధించిన ఆంక్షలు తొలగించి రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ నాయకులు దార లింగయ్య, బానోత్ జవహర్ లాల్, ఎండి ఖలీల్, రాజేందర్, శేఖర్, రమేష్, రఫి, కుమారస్వామి తదితరులు పాల్గొంటారు.

# అశోకనగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ.60లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం



**ప్రజాపక్షం/ఖానాపురం:** నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండలం అశోకనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ జాడి అచ్యుత్ ప్రారంభించారు. ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులు రూ.35 లక్షలు, ఉపాధి హామీ నిధులు రూ.10లక్షలు, పంచాయతీ నిధులు రూ.10లక్షలు, ఎస్‌డిఎఫ్ నిధులు రూ.5లక్షలు..మొత్తం రూ.60లక్షలతో చేపట్టనున్న పనులకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాదురు సారయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, సీనియర్ నాయకుడు ఎల్ది శ్రీనివాస్, వార్డు సభ్యులు బుడిగ కొమురయ్య, ఈసం నరసయ్య, చాగంటి నరేష్, జాడి వెంకటేష్, వట్టం సతీష్, బండి సంజీవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాయడం మోదీకే చెల్లింది

### ప్రజా రవాణాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు

### ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**ప్రజాపక్షం/వరంగల్:** ప్రజా పోరాటాలను అణిచివేసే ఉద్దేశంతో ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం, ప్రజా రవాణాకు అంతరాయం కలిగించడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటి సాకులతో ఓటు హక్కును కాలరాస్తున్న ఎస్ఐఆర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఇందుకు ప్రధాన బాధ్యులైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన ప్రజా ఆందోళన మార్చ్‌లో పాల్గొనేందుకు వస్తున్న ప్రజలపై ముందస్తు నిర్బంధాలు విధించడం, కార్యకర్తలు, నిర్వాహకుల ఇళ్లకు పోలీసులు వెళ్లడం, వివిధ ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 250 రైలు సర్వీసులను రద్దు చేయడం, 57 ఢిల్లీ మెట్రో స్టేషన్లను మూసి వేయడం, ఇంటర్నెట్ సేవలను ఆపివేయడం, ఏడు అంచల భారీ కేడ్లు ఏర్పాటు చేయడం, వ్యాపార సముదాయాలను మూసివేయించడం వంటి చర్యలు ప్రజల స్వేచ్ఛయుత రాకపోకలకు ఆటంకం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల రైతులు, కార్మికులు, విద్యార్థులు, రోజువారి కూలీలు, వైద్య చికిత్స కోసం ప్రయాణించే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భావప్రకటనా స్వే చ్ఛ, శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు, దేశంలో స్వేచ్ఛగా సంచరించే హక్కులు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని ఆయన గుర్తుచేశారు. ప్రజలకు అనవసర అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. భావప్రకటనా స్వేచ్ఛకు, భిన్నాభిప్రాయాలకు, రాజ్యాంగ హక్కులకు గౌరవం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందనిపేర్కొన్నారు. శాంతియుత ప్రజా పోరాటాలను అడ్డుకోవడం కాకుండా ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

# ప్రతి ఓటరు ప్రజాస్వామ్య కాపలాదారుడే మల్లం నవీన్




**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రతి ఓటరు కూడా ప్రజాస్వామ్యాన్ని రక్షించి, కాపాడుకోవాల్సిన కాపలాదారులేనని, మన ఓటు హక్కును మనం నిజాయితీగా ఉపయోగించడం వల్ల ప్రజాస్వామ్యం ఫరీడవిళ్ళుతుందని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పిజి కాలేజీ ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేపట్టనున్న ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో ఏర్పాటు చేశారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఓటు ఒక మార్పునకు ఆయుధమని, దీనిని మనకోసం, మన అభివృద్ధి కోసం ఉపయోగించాలని, ఓటును అమ్ముకోకుండా నమ్ముకొని, పవిత్రమైన ఓటును ప్రలోభ పడకుండా విక్రమార్కుడిలా ఓటు వేసి నిజాయితీగల వ్యక్తులను గెలిపించుకోవాలన్నారు. పాలిటెక్నిక్ చదివిన, డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ల కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యారాణి, ఉపాధ్యాయ సిబ్బంది అనిత, రజిత, రుద్రాణి, మాధవి, రమేష్, లావణ్యల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ కుమారుడిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ శనివారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలు మేరకు బాలుడిని పరామర్శించినట్లు తెలిపారు. అనంతరం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవీపేటకు చెందిన వార్డు సభ్యురాలు మూడ్ లీలా భర్త గన్యా నాయక్ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ బాషబోయిన పోషాలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రులకు గొల్లపల్లి ఆహ్వానం

**ప్రజాపక్షం/నెక్కొండ:** గొల్లపల్లి గ్రామంలో జరగనున్న దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్న నవరాత్రి వేడుకలను విజవయంతం చేసేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ భేటిలో దోనికన సారంగపాణి, సర్పంచ్ మైల కుమార్, మాజీ సర్పంచ్ లింగాల వెంకన్న, దొనికి రవి, వార్డు మెంబర్ పెద్ద రవి, చొప్పదండి రాజు, దొనికి అశోక్, మాదాసు పూర్ణచందర్, బట్టు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎస్ఐ రామ్మోహన్




**ప్రజాపక్షం/ఖానాపురం:** బతుకమ్మ, దసరా పండగలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఖానాపురం ఎస్ఐ గుగులోత్ రామ్మోహన్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు ఆయన హాజరై మహిళలు, పిల్లలు, పెద్దలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బంగారు అభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను చెరువులు, కాలువలు, బావుల వద్దకు వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల బాధ్యతని, పండగలు సురక్షితంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా నీటిని వదిలితే... కేసులు పెడతాం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు తూము నుండి అక్రమంగా నీటిని గుర్తు తెలియని వ్యక్తులు వదులుతున్నారని సమాచారంతో తూమును కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.... కమలాపూర్ పెద్ద చెరువు నీరును సుమారు 16 గ్రామాలకు తాగు సాగు కోసం ఉపయోగిస్తారని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడినందున ఎవరైనా అక్రమంగా తూము నుండి నీటిని వదిలేస్తే వారిపై చట్టపరమైన చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ దుశ్చర్య వల్ల రాబోయే వేసవి కాలంలో త్రాగడానికి నీరు దొరకదని చెప్పారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో తూముకు తాళం వేయించారు. వార్డు సభ్యులు నాగరాజు, మల్లారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.